# బండారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం నూతన సిసి రోడు

- పనులు పరిశీలించినా నెమరు మహేష్ గౌడ్





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి గ్రామం లో బంగారు మైసమ్మ దేవాలయం వద్ద సి సి రోడ్డు పనులను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, లక్ష్మయ్య, బాబు, రాములు, అనిల్ కుమార్, బాల కృష్ణ, శ్రీనివాస్, భాను వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణించిన విషయం విధితమే. శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ పరిధిలోని మహిళా నాయకులతో కలిసి హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసానికి వెళ్లారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ



ప్రవీణ విజయ్ భాస్కర్ రెడ్డి, ముత్తంగి పిఏసిఎస్ చైర్మన్ గాయత్రి



పాండు, తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంఎస్ ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 01**సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని వెండి కోల్ వెంకట కిష్టాపూర్ పోసంపల్లి బొమ్మ రెడ్డి గూడెం ఉప్పరగూడెం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం శనివారం డీసీఎంఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ స్థానిక నాయకులతో ప్రారంభించారు ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడు తూ వరి ధాన్యం రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సతినియోగం చేసుకోవాలని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన 24 గంట ల్లో రైతుల అకౌంట్లో డబ్బులు పడతాయని సన్న రకానికి 500 బోనస్ కూడా వస్తుందని ఆయన అన్నారు మండలంలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల 70 80% పూర్తయిందని త్వరలో రెండో విడత ఇండ్లు మంజూరు అవుతాయని బీసీలకు 42% ఇస్తుంటే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నా యని మన అందోలు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని దశరథ్ అన్నారు ఆందోల్ ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో చౌటకూర్ ఎంపీడీవో శంకర్, ఉపాధ్యక్షుడు రామా గౌడ్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి ఆలయ చైర్మన్ లక్ష్మణ్ ఈశ్వర్ గౌడ్ మైనారిటీ అధ్యక్షుడు మౌలానా కాశీనాథ్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి కైసర్ ఆగమయ్య రమేష్ రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు గాలికి వదిలేసిన జవహర్ నగర్ మున్సిపాలిటీ తక్షణం రోడ్డు మెరుగుపరుచాలి

- బీజేపీ పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో ధర్నా









**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్)** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహార్ నగర్ ఫైరింగ్ రేంజ్ కమాన్ నుండి జీకే ఫ్రైడ్ మీదుగా ఆర్మీ హనుమాన్ టెంపుల్ వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ రోడ్డు సమస్య విషయంలో స్థానిక మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి జవహర్ నగర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విన్నవించగా వారు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం కొరకు సంబంధింత అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ రోడ్డు గురించి జిహెచ్ఎంసి అధికారులను మరియు స్థానిక అధికారులను అడిగేసరికి ఇది ఆర్మీకి చెందినదని అని మాకు సంబంధం లేదు అని డొంక తిరుగుడు మాటలు చెబుతారు. కానీ ఇదే రోడ్డు నుంచి మిషన్ భగీరథ పైప్లైన్ మరియు పక్కనే ఉన్న చెరువు నాలా కొరకు కల్వర్టు కట్టడానికి మాత్రం ఎలాంటి అడ్డురాదు. కానీ రోడ్డును మాత్రం అభివృద్ధి చేయమంటే ఇది ఆర్మీకి సంబంధించినది అని చెప్పడం బాధాకరం అని జవహర్ నాగర్ బీజేపీ నాయకులు అవేదన వ్యక్తం చేశారు. ఇదే రోడ్డుకు ఇరువైపులా గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు మరియు అపార్ట్మెంట్లకు పర్మిషన్ లు ఇస్తూ తద్వారా ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారికంగా టాక్స్ లు వసూలు చేస్తున్న జిహెచ్ఎంసి మరియు కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోడ్డును అభివృద్ధి చేయడంలో సాకులు చూపడం సిగ్గుచేటు అని అన్నారు. నిజానికి ఈ రోడ్డులో కేవలం ఆరు మీటర్లు మాత్రమే ఆర్మీకి చెందినది, మిగిలింది మొత్తం జిహెచ్ఎంసి,అంటే స్థానిక రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంది. అంటే దాదాపు 20 ఫీట్లు వదిలేస్తే ఇరువైపులా 40 ఫీట్లు 40 ఫీట్లు దాదాపు 100 ఫీట్లు రోడ్డు వెడల్పు చేసి అభివృద్ధి చేయాల్సింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం అలాగే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు పడుతున్న బాధలను గాలికి వదిలేసి కల్లబొల్లి మాటలు చెప్పి కాలం గడపడం అలవాటుగా చేసుకున్నాయి. ఇకనైనా జిహెచ్ఎంసి అధికారులు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ రోడ్డు ను అభివృద్ధి చేయాలని ప్రజల పక్షాన జవహర్ నాగర్ బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నాగర్ పశ్చిమ శాఖ అధ్యక్షులు ఖాళీకోటకమలాకర్, రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, రాష్ట్ర బిజెవైఎం కార్యదర్శి ఉడుత సంతోష్ గుప్తా, రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి ముత్యం సుజాత, జిల్లా బిజెపి కార్యదర్శి కుర్ర పుణ్యరాజు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు మరాఠి బాబు, స్థానిక జవహర్ నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కోమకుల రాజు, మాజీ ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, బిజెపి కార్యదర్శి నవీన్ కురుమ, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొంపెల్ల చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు రవి ముదిరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి, బీజేవైఎం కార్యదర్శి ఇళయ్ పటేల్, నాయకులు గురుమూర్తి, గిరిజన మోర్చా నాయకులు రామ్ లాల్ నాయక్, బిజెపి కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గజమాలతో ఘన స్వాగతం : మాజీ ఎంపీపీ స్వప్న వెంకటేష్ యాదవ్

- ఘనంగా ఎమ్మెల్యే రోహిత్ జన్మదిన వేడుకలు







**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ నియోజకవర్గం శాసనసభ్యులు డైనమిక్ లీడర్ మైనంపల్లి రోహిత్ రావు పుట్టినరోజు పురస్కరించుకొని తూప్రాన్, మనోహరబాద్ మండలాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు పాల్గొన్నారు. మండల కేంద్రం మనోహరాబాద్ లో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిటుకుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మెగా రక్తదాన శిబిరం ను ఏర్పాటు చేశారు. అక్కడి నుండి పాలట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు ప్లేట్స్ పంపిణి చేశారు. ఊరేగింపు గా తూప్రాన్ మండలం లోని ఘనపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో మైనంపల్లి బృందానికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. వర్గల్ మండలం లోని నాచారం లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మన్నే ధర్మేందర్, జావీద్ పాషా, రమేష్,తాడేపు మహేందర్ నాయకులు అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# త్వరలో నూతన చికెన్ మార్కెట్ యాజమాన్య యూనియన్ కు శ్రీకారం



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ నాగారంలో శనివారం రోజు చికెన్ మార్కెట్ యాజమాన్య యూనియన్ చేయడానికి ఆడక్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం మొదటి సారి సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశం లో నాగారం మరియు బండ్లగూడ మరియు రాంపల్లి విలేజ్ ఈ మూడు కలిసి నాగారం మున్సిపాలిటీ కింద యూనియన్ గా ఏర్పాటు చేయడం జరుగుతుంది అని సంబంధిత మార్కెట్ దారులు తెలిపారు.

# లక్ష్మి రాంరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో 200 మంది యువకుల రక్తదానం లో : మైనంపల్లి

- ఘనంగా ఎమ్మెల్యే రోహిత్ జన్మదిన వేడుకలు







**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ నియోజకవర్గం శాసనసభ్యులు డైనమిక్ లీడర్ మైనంపల్లి రోహిత్ రావు పుట్టినరోజు పురస్కరించుకొని మనోహరబాద్ మండలాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు పాల్గొన్నారు. మండల కేంద్రం మనోహరాబాద్ లో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిటుకుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చిట్కుల లక్ష్మి రామ్ రెడ్డి సేవ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంలో 200 మంది యువతి యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అక్కడి నుండి పాలట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు ప్లేట్స్ పంపిణి చేశారు. ఊరేగింపు గా తూప్రాన్ మండలం లోని ఘనపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో మైనంపల్లి బృందానికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. వర్గల్ మండలం లోని నాచారం లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఆంజనేయులు గౌడ్,వెంకట్ రెడ్డి, మన్నే ధర్మేందర్, జావీద్ పాషా, రమేష్,తాడేపు మహేందర్, గణేష్, నాయకులు అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండకల్ గ్రామంలో నూతన ఆలయాల విగ్రహ ప్రతిష్టాపన లో భాగంగా మూడవ రోజు దేవత మూర్తుల శోభయాత్ర



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లన్న బీరప్ప కొండ పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మూడవరోజు అంగరంగ వైభవంగా జరిగింది. మూడవరోజు సందర్భంగా నూతన దేవాలయాల విగ్రహాలను వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నూతన దేవాలయం నుండి గ్రామమ ంతా శోభయాత్ర నిర్వహించారు. ఒగ్గుడోలు సప్పుడు వాయిద్యాల మధ్యలో ఘనంగా శోభయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి గ్రామంలోనికి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

